

2 లో

## అపోలో ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే జంకె

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 24 మంగళవారం సంపుటి : 28 సంచిక : 228

# శ్రీశైలం లో అధ్వాన్నంగా శానిటేషన్

- పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- ఇబ్బందులు పడుతున్న భక్తులు



(అగ్ని ప్రతినిధి,శ్రీశైలం) ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలం లో శానిటేషన్ అధ్వాన్నంగా తయారైంది. అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు అనే విమర్శలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి. ఆదాయాల మీద దృష్టి పెడతారే కానీ భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని భక్తులు మండి పడుతున్నారు. కంభం సత్రం వెనుక వైపు ఉన్న పెట్రోల్ బంక్ ఎదురుగా రోడ్డు మధ్యలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పొంగి పొర్లుతూ

2 లో

## కూటమి వంద రోజుల పాలనకు జనం జేజేలు



### - నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి

అగ్ని న్యూస్,త్రిపురాంతకం (సెప్టెంబర్ 23): రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు అయింది అని,ఈ వంద రోజుల పాలనకు జనం జేజేలు పలుకుతున్నారని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మండలం లో ని కేశినేనిపల్లి గ్రామ పంచాయతీ గొల్లవానిపల్లి గ్రామం లో సోమవారం ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటిం టికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభను ఉద్దేశించి ప్రశంగించారు.ఈ కార్య క్రమంలో టీడీపీ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, డి ఎల్ డి ఓ సాయికుమార్ , ప్రత్యేక అధికారి వందర్ బాబు, అన్ని శాఖల అధికారులు, ఎన్ డి ఎ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ అనర్హుల ఏరివేతకు మార్గదర్శకాలు



(అగ్ని ప్రతినిధి,అమరావతి)

అనర్హత కలిగిన ఫించన్లు ఏరివేతకు మార్గదర్శకాలు జారీ చేశారు.కొత్త పింఛన్ల మంజూరు తో పాటు అనర్హుల ఏరివేతకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభిం చింది. పింఛన్ల తనిఖీకి అధికారులు ప్రత్యేక యాప్ రూపొందించనున్నారు. రవాణా శాఖ, కేంద్ర సర్వీసులకు సంబంధించిన శాఖల నుంచి అవసరమైన డేటా తెప్పించుకుంటారు. రాష్ట్ర అధికారులు గుర్తించిన అర్హుల, అన ర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తారు. అనర్హులకు నోటీసులు పం పించి, లిఖితపూర్వక సమాధానాన్ని తీసుకుంటారు. గ్రామ సభలు నిర్వహించి అభ్యంత రాలు స్వీకరిస్తారు.

## ఎంపిడిఓ తోట చందన బదిలీ



### - గుంటూరు జిల్లా మేడి కొండూరు కు బదిలీ

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): మండల ఎంపీ డీఓ తోట చందన బదిలీపై గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం మేడి కొండూరు మండలానికి వెళ్ళారు. 2022 సెప్టెంబర్ 8 మార్కాపురానికి బదిలీపై ఎంపీడీవో గా వచ్చి సుమారు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చందన, మండల ప్రజల మన్నలను పొంది మండల ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్నారు. మార్కాపు రం ప్రాంతంలో పని చేసినన్ని రోజులు రాజకీయాలకు అతీ తంగా విధులు నిర్వహించారు. తన పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిస్తూ

2 లో

## అపోలో ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే జంకె

**మొదటి పేజి తరువాయి**

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, మాజీ వైకాపా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు. జ్వర సంభందిత అనారోగ్యంతో ఆయన బాధ పడుతున్నారు. వైద్యశాలలో చికిత్స పొందుతున్న జంకె వెంకటరెడ్డి ని యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం పరామర్శించారు. ఈయనతో పాటు కనిగిరి వైకాపా ఇంచార్జ్ దద్దాల నారాయణ, జంకె వెంకటరెడ్డి ని పరామర్శించారు.

## శ్రీశైలం లో అధ్వాన్నంగా శానిటేషన్

**మొదటి పేజి తరువాయి**

రహదారి అసహ్యం గా తయారైంది. శుభ్రంగా స్నానం చేసి స్వామి వారి దర్శనం కోసంవెళ్ళే క్రమం లో ఈ రొచ్చు లో నుంచే వెళ్ళాల్సి రావడం ఇబ్బందికరంగా ఉంది అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శానిటేషన్ అధికారులు ఎన్నాళ్ళకు ఈ సమస్య పరిష్కరిస్తారో చూడాల్సిందే.

## ఎంపిడిఓ తోట చందన బదిలీ

**మొదటి పేజి తరువాయి**

ముఖ్యంగా సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి ఒడిదుడుకులులేకుండా, రాజకీయాలకు అతీతంగా పనిచేసి రాజకీయ నాయకుల తో శభాష్ అని మెప్పు పొందారు.







## ఎస్ జి ఎఫ్ క్రీడల్లో వాసవి విద్యార్థుల ప్రతిభ




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): ఈనెల 19, 20 తేదీలలో మండలం లోని గజ్జలకొండ లో జరిగిన ఎస్జిఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలలో అండర్ 14,అండర్ 17 విభాగాలలో స్థానిక వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరచి మండల స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. డివిజన్ స్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి ఎంపిక అవ్వాలని పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ కే రంగయ్య విద్యార్థులను అభినందించారు.అండర్ 17 స్థాయి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో శశాంక్,టి దివ్య, ఎస్ వర్షిత, అండర్ 14 స్థాయి విద్యార్థులు డి.కరిష్మా, హర్షిణి సాయి, హేమలతలను పాఠశాల ఏ.ఓ రంజిత్ కుమార్, వీరిని ప్రోత్సహించిన పి ఈ టి లు ఆర్ ఆంజనేయులు, లాజర్ లోను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## మండల స్థాయి క్రీడల్లో దరిమడుగు విద్యార్థుల ప్రతిభ



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): మండలం లోని గజ్జలకొండ లో ఈనెల 19 , 20 , 21 తేదీలలో జరిగిన ఆటల పోటీలలో దరిమడుగు  విద్యార్థుల పలు విభాగాలలో ప్రతిభ చాటారు.అండర్ 14 హై జంప్ లో జే శ్రీను, అండర్ 17 జావెలిన్ లో జే .ప్రవీణ్ కుమార్, యు.రుద్ర, షటిల్ బ్యాడ్మింటన్ లో అండర్ 17 విభాగంలో కే. రాజేష్ డి.నాగచైతన్య లు ప్రతిభ చాటారు.అండర్ 14 బాయ్స్ విభాగంలో గణేష్ ,యోగా, అండర్ 17 లో జె.నిఖిల్,నాగులు , ఎస్. తేజలు, అండర్ 17 ఖో ఖో లో బాలికలు ఎన్ నాగమల్లేశ్వరి, బి మల్లేశ్వరి, వి ప్రవళ్ళిక,  డి నూర్జహాన్, బి ఇంద్రాణి,డి చాందిని ,కబడ్డీ గర్ల్స్ అండర్ 17 నాగమల్లేశ్వరి, యు ప్రవళ్ళిక ,డి చాందిని, బి నాగమల్లేశ్వరి, ఖో ఖో అండర్ 14 బాయ్స్ వి మోషే, జె.శ్రీను, అండర్ 17 బాయ్స్ జై నిఖిల్, జె. ప్రవీణ్ ,బి వెంకటేష్, ఎం. శ్యామ్ లతో పాటు కబడ్డీ అండర్ 17 యు స్టేన్ కోకో అండర్ 14 గర్ల్స్ బి రమాదేవి, సాధ్య, జి.కీర్తన ,పి కమల, డి .నూర్జహాన్, కబడ్డీ బాలికలు మొదటి స్థానంలో, 17 ఖో ఖో బాలికలు మొదటి స్థానం, అండర్ 14 ఖో ఖో బాలికలు మొదటి బహుమతి పై ఆటల్లో గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించారన్నారు.గెలుపొందిన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు పి. బాబురావు, ప్రధానోపాధ్యాయులు.ఎం. తిరుపతి రెడ్డి,  స్టాఫ్ అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy

# గొట్లగట్టు లో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్, కొనకనమిట్ల (సెప్టెంబర్ 23): మండలం లోని గొట్లగట్టులో తెదేపా ఆధ్వర్యంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెల్లి టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మేలును వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో ఏ శ్రీనివాసు మూర్తి, ఏపీవో బులియన్ రావు, ఏపీఎం గోపాలకృష్ణ, వ్యవసాయ ప్రత్యేక అధికారి పశువైద్యాధికారినివి రాజ్యలక్ష్మి, అధికారి ప్రసన్న రంగ లక్ష్మి, హౌసింగ్ ఏఈ బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, విఆర్ఓ దిలీప్ కుమార్ టిడిపి నాయకులు మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు, గొట్లగట్టు సర్పంచి తెలుగు యువత నాయకుడు పెరికే సుకుదేవ్, తెలుగు యువత నాయకుడు ముప్పా కాటమరాజు, టిడిపి నాయకులు కాశిరెడ్డి, పరిటాల సుబ్బయ్య, తాతిరెడ్డి భాషపతి నాయుడు, అంకాల రోశయ్య, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, భీమాంజనేయరెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 24 నుంచి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): ఈ నెల 24, 25 వ తేదీలలో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పాఠశాల హెచ్ఎం మునగాల చంద్రశేఖర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మద్దిన జాహ్నవి ప్రియ తెలిపారు. ఈ క్రీడా పోటీలలో మొదటి రోజైన 24 వ తేదీ అథ్లెటిక్స్, యోగ, చెస్ , బ్యాడ్మింటన్ నిర్వహిస్తామని తెలిపారు. 25 వ తేదీన కబడ్డీ ,వాలీబాల్, ఖో ఖో నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు (అండర్ 14, అండర్ 17 బాల బాలికలు) రెండు రోజులపాటు క్రీడలు నిర్వహించనున్నట్టు పాఠశాలప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో నుండి అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు పి ఈ టి లు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 23): యర్రగొండపాలెం మండల వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణలో సోమవారం సమాచార హక్కు కమిషనర్ చావలి సునీల్ కుమార్ ఉత్తర్వులు మేరకు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం- 2005 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. మొదటగా వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి సమాచార హక్కు చట్టం యొక్క చరిత్ర ప్రాముఖ్యత ను వివరిస్తూ సమాచార హక్కు- ప్రతి పౌరుడు ఏ అధికార యంత్రాంగం దగ్గర ఉన్న సమాచారం అయినా ఈ చట్టం క్రింద పొందగలిగే హక్కు అని అయితే ఈ సమాచారాన్ని ఫోటో కాపీలు క్యాసెట్టు టేపులు మొదలగు రూపంలో, ఎలక్ట్రానిక్ రూపంలో ప్రజలకు అందించడం ద్వారా యంత్రాంగ పారదర్శకత జవాబుదారీతనం గూర్చి తెలియబరుస్తుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి పి. ఆంజనేయులు మాట్లాడుతూ అధికార యంత్రాంగం సెక్షన్ 4(i)( బి) లోని 17 అంశాలను విధిగా పాటించాలని తెలియజేశారు. కార్యనిర్వహణలో పాటించే సూత్రాలు, నియమ నిబంధన గూర్చి ప్రతి పౌరుడు ఈ సమాచారాన్ని అడగవచ్చు. దీన్ని క్లుప్తంగా అడిగినప్పుడు అప్పిలేట్ లేదా సమాధానం అధికారి అడిగిన పౌరునికి కావాల్సిన సమాచారాన్ని 30 రోజుల్లోగా అందించాలని తెలియజేశారు. అడిగిన వారి యొక్క వివరాలు అనగా పూర్తి పేరు చిరునామా మొదలగు వివరాలు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలి అని తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి పి ఆది రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయం తప్పనిసరిగా సమాచార అప్పిలేట్ అధికారి పేరు మొబైల్ నెంబరు మొదలగు సమాచారం బోర్డు నందు తెలపాలని మరియు వివిధ రుసుముల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 23): ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సోమవారం గిద్దలూరు అసెంబ్లీ పరిధి లోని దిగువమెట్ట గ్రామంలో ప్రజల నుండి విశేష ఆదరణ లభించింది. ఈ సభ్యత్వ నమోదు ద్వారా దేశంలో అత్యధిక ప్రజాదరణ పొందిన భారతీయ జనతా పార్టీ లో సభ్యత్వం తీసుకోవాలని ప్రజలు ఉత్సాహం చూపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్,కొత్తగా పార్టీ లో చేరిన దిగువ మెట్ట గ్రామం పంచాయతీ సర్పంచి అంజి నాయక్, యువ నాయకులు కె కృష్ణ , కల్యాణ్, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
24 మంగళవారం , సెప్టెంబర్ 2024

## 13 వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయిన సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పూల సుబ్బయ్య కాలనీ 13 వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ షేక్ మౌలాలి, తెలుగుదేశం తెలుగుదేశం నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, మైనార్టీ నాయకులు పటాన్ ఇబ్రహీం, 13 వ వార్డు తెలుగు దేశం ఇంచార్జ్ షేక్ మొహమ్మద్ ఖాసిం,13 వ వార్డు తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పరిసరాల పరిశుభ్రత పై వ్యాసరచన పోటీలు



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 23): మండలంలోని కలుజువ్వలపాడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై నీ బాధ్యత అనే అంశంపై సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం గ్రామంలో గల దుకాణాల వద్ద పరిసరాల పరిశుభ్రతపై పంచాయితీ కార్యదర్శి కాలంగి శ్రీనివాసులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, హెూటల్ యజమానులకు పరిసరాలు పరిశుభ్రత వాటి వల్ల వచ్చే నష్టాలు లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ పిన్నెబోయిన వెంకట కాశయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో మార్కాపురం విద్యార్థుల ప్రతిభ




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): కర్నూల్ లోని పెద్దపాడు పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం సిక్స్ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ ఛాంపియన్ టోర్నమెంట్ పోటీలకు మార్కాపురం ఎం ఎస్ కరాటే స్పోర్ట్స్ కరాటే స్కూల్ విద్యార్థులు 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 16 గోల్డ్ మెడల్స్, 9 సిల్వర్, 2 బ్రాంజి మెడల్స్ సాధించారు. ఈ పోటీలకు తెలంగాణ,కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు మొత్తము 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మెడల్స్ తో పాటు ఓవరాల్ ఛాంపియన్షిప్ కప్పు కూడా గెలుచుకున్నారని ఎంఎస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ చీఫ్ ఎగ్జామినర్ మారం రెడ్డి శ్రీనివాసుల రెడ్డి, కరాటే స్కూల్ సీనియర్ ఇన్స్ట్రక్టర్ తోట ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతలను వారు అభినందించారు.



## నేటి నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23):రైతుల పెట్టుబడిని తగ్గించి, నికర ఆదాయం పెంచడమే పొలం పిలుస్తుంది యొక్క ముఖ్య ఉద్దేశమని ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ, అనుబంధ శాఖలు పాల్గొని రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ మంగళ, బుధవారం నందు ఉదయం 08:30 నుంచి సాయంత్రం 05:30 వరకు, రోజుకు రెండు గ్రామాల చొప్పున వారంలో నాలుగు గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం జరుగునని, ఈ కార్యక్రమం డిసెంబర్ 31 వరకు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. మంగళవారం నాయుడుపల్లి, యాచవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రైతులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అనుబంధ శాఖలు ఉద్యాన, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో రైతుల యొక్క పంట పొలాలను పరిశీలించి, అదే గ్రామంలో సమావేశాలు నిర్వహించి పంటలలో వచ్చే చీడపీడల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించి, లాభసాటి వ్యవసాయం దిశగా రైతులను తోడుగా ఉండేలా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామసభలో రైతులు ఏవైనా వ్యవసాయ అనుబంధ సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే, అక్కడే సంబంధిత అధికారులతో చర్చించుకుని, అక్కడికక్కడే సమస్యకు పరిష్కారం అయ్యేలా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 23): స్వచ్ఛతాహి సేవ వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సావిత్రి కోరారు. దేశాన్ని క్లీన్ అండ్ గ్రీన్ ఇండియా గా రూపొందించేందుకు జాతిపిత గాంధీ జయంతి రోజున స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారని ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 14 నుండి అక్టోబర్ 1 వరకు పారిశుద్ధ్య కార్మికుల కోసం స్వచ్ఛత హీ సేవ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ సావిత్రి మాట్లాడుతూ సహాయ మిత్ర, సురక్ష కార్మికులకు మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్, ఎముకలు, కన్ను చెవి గొంతు, చర్మవ్యాధులు వంటి వైద్య సేవలను సూపర్ స్పెషాలిటీ కంటే మెరుగైన విధంగా వైద్యాన్ని అందించడం జరుగుతుందని కార్మికులందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ టి రామారావు సిఐఎస్ జనరల్, డాక్టర్ మధు కిరణ్ జనరల్ ఫిజీషియన్, డాక్టర్ బి వి వసంతకుమారి ఓబీజీ స్పెషలిస్ట్, డాక్టర్ మనోరంజన్ ఆర్తోపిడిసియన్, డాక్టర్ వంశీకృష్ణ ఈఎన్టి స్పెషలిస్ట్, డాక్టర్ రామచంద్ర రావు చర్మవ్యాధులు, పారామెడికల్ సిబ్బంది స్టాఫ్ నర్సులు మౌలాని, జి లక్ష్మీప్రసన్న, ఫార్మసిస్ట్ హబీబ్ ఖాన్, జనరల్ డ్యూటీ అటెండెన్స్ పి శ్రీను లు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు విద్యా ఉపకరణాల బహుకరణ



అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 23):మండలంలోని ఎన్ఆర్ తురిమెళ్ళ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు స్కేల్లు, పెన్నులు పెన్సిళ్లు, వాటర్ బాటిల్లు తదితర వస్తువులను బహుకరించారు. గ్రామానికి చెందిన సంకతాల వెంకట సుబ్బమ్మ (పంతులమ్మ) జ్ఞాపకార్థం ఆమె మనవడు సంకతాల శ్రీనివాసులు (చంటి) పాఠశాల విద్యార్థులకు ఉపయుక్తమైన వస్తు సామాగ్రిని అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు చెన్నకేశవుల భాస్కర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని పివిఎన్ కళ్యాణి,ముద్దం నాగేశ్వరరావు, ముద్దం నాగేంద్ర, సంకతాల నాగేంద్ర, సిరిగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## 35 మద్యం బాటిళ్లు స్వాధీనం




అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 23):పెద్దారవీడు మండలం మద్దలకట్ట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద  నుంచి అధిక రేట్లకు అమ్ముతున్న 35 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినా, అధిక ధరకు మద్యం అమ్మిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## సుప్రీంకోర్టుకు చేరిన తిరుమల లడ్డు వివాదం

న్యూఢిల్లీ: తిరుమల లడ్డూ వివాదం రోజురోజుకు ముదురుతుంది, నెయ్యి కల్తీ, విశ్వాసానికి ప్రతీక అయిన తిరుమల ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారన్న అభియోగాలు ఇటు ఆంధ్రప్రదేశ్ తోపాటు అటు దేశవ్యాప్తంగా దుమారం రేపుతున్నాయి.దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలంటూ రాజకీయ నేతలు, ఆధ్యాత్మిక వేత్తలు, పలువురు ప్రముఖులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ వ్యవహారంలో నిజాలను నిగ్గు తేల్చేందుకు, సమగ్ర విచారణకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం కూడా ప్రకటించింది.ఈ క్రమంలోనే తిరుమల లడ్డూ వివాదం సర్వోన్నత న్యాయ స్థానానికి చేరింది.. తిరుమల లడ్డూ వివాదంపై సుప్రీంకోర్టుకు రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి, వైకాపా నేత వైవీ సబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్య లపై విచారణ చేయాలని బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి విజ్ఞప్తి చేశారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేశారని.. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దీనిపై విచారణ జరగాలని కోరారు. విచారణ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టులో సుబ్రహ్మణ్యస్వామి పిల్ దాఖలు చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో విచారణ కోరుతూ వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి సైతం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి లేదా నిపుణులతో విచారణ చేయించాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు. ఈ పిటీషన్ ను స్వీకరించిన ఏపీ హైకోర్టు విచారణ చేపట్టనుంది.



# 13 నెలల్లో చెన్నకేశవ స్వామి ఆదాయం రూ. 10 లక్షలు



అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 23) : పట్టణ ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఆలయ కార్యనిర్వాహణాధికారి గోలమారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని ఉభయ ఆలయాల్లో ఉన్న హుండీలు లెక్కించారు.హుండీల ద్వారా 10,08,797 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు.కాగా ఈ మొత్తము కూడా 13 నెలల కాలంలో ఆలయానికి ఉండి ఆదాయం గా వచ్చిందని ఆయన తెలిపారు.ఈ హుండీ లెక్కింపు, దేవాదాయ ఇన్స్పెక్టర్ బి నాగ మల్లేశ్వర రాజు, పర్యవేక్షణలో నిర్వహించారు.మహిళా సేవకులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### నారు చిన్న పుల్లారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా మానసిక

## వికలాంగులకు అన్నదానం





అగ్ని న్యూస్,మార్కాపురం( సెప్టెంబర్ 23): మార్కాపురం మండలం గజ్జలకొండ గ్రామానికి చెందిన నారు చిన్న పుల్లారెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు రిటైర్ ఉపాధ్యాయుడు నారు వెంకటేశ్వరరెడ్డి, మనుమరాలు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అరుణకుమారి లు మానసిక వికలాంగుల కు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలో నిర్వహించబడే పాఠశాలలోని మానసిక వికలాంగుల పిల్లలకు సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్టాఫ్ పాల్గొన్నారు.



# ఎంపీడీవో తోట చందన కు వీడ్కోలు పలికిన సిబ్బంది







అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 23):మార్కాపురం మండల ఎంపీడీవో తోట చందన గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆమెకు సోమవారం కార్యాలయం సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. త్వరలోనే ఆత్మీయ సత్కారం, వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాస్ తెలిపారు.










ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)